**బహిరంగ**
మలవిసర్జనను ఇకనైనా ఆపండి

## తోటి సర్పంచులకు కృష్ణగారు ఇస్తున్న సందేశం

"అంటువ్యాధులు, విషజ్వరాల బారిన పడి మా గ్రామస్తులంతా డాక్టర్ల చుట్టు తిరిగేవారు. ఆరోగ్యం కోసం విపరీతంగా ఖర్చు చేసేవారు. మా గ్రామంలో ప్రతీ గ్రామస్తుడు మరుగుదొడ్డి కట్టుకున్న తర్వాత పరిస్థితి మారిపోయింది. అందరూ ఆరోగ్యంగా ఉన్నారు. మీ గ్రామస్తుల ఆరోగ్యం చక్కగా ఉండాలంటే వాళ్ళ మరుగుదొడ్డి కట్టుకొని వాటిని ఉపయోగించుకునేలా చూడాలి."

## తమ గ్రామాన్ని ఎలా సంరక్షించుకోవాలో ప్రతీ నిజమైన నాయకుడికి తెలుసు!

మరుగుదొడ్డి ఉపయోగించిన ప్రతీసారి ఈ పనులు చేయమని మీ గ్రామస్తులకు తెలియజేయండి

1. మలం అంటుకోకుండా ముందుగానే మరుగుదొడ్డి కుండిపై కొంచెం నీళ్ళు పోయండి.
2. కుండిపై ఉన్న మెట్ల మీద మీ పాదాలు మోపండి.
3. మీ పని అయిన తర్వాత కుండిలో మలం ఏమి లేకుండా నీళ్ళు బాగా పోయండి.
4. సబ్బుతో మీ చేతులు శుభ్రంగా కడుక్కోండి.



### త్రాగే నీరు తెచ్చుకొని, నిల్వ చేసి వాడుకునే విధానం



| చేయకూడనివి | చేయాల్సినవి |
| --- | --- |
| అపరిశుభ్ర ప్రదేశాల నుంచి నీళ్ళు తీసుకోవద్దు | నీళ్ళు పట్టడానికి ముందు బిందెను శుభ్రంగా కడగండి |
| నీటి పాత్రలను మూతల్లేకుండా, అపరిశుభ్రమైన చోట్ల ఉంచకండి. | నీటి పాత్రలపై ఎప్పుడూ మూతలు పెట్టండి |
| నీళ్ల కుండలో వేళ్ళు ముంచకండి | నీటి పాత్రలను శుభ్రంగా ఉండే ఎత్తైన చోటు ఉంచండి |



| ఈ పనులు చేయడానికి ముందు సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోండి | ఈ పనులు చేసిన తర్వాత సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోండి |
| --- | --- |
| వంట చేయడానికి ముందు | మరుగుదొడ్డికి వెళ్లివచ్చిన తర్వాత |
| శిశువుకు పాలిచ్చే ముందు | శిశువు మలం శుభ్రం చేసిన తర్వాత |
| తినడానికి ముందు | చెత్తపారేసిన తర్వాత, శిశువుల మలం తొలగించిన తర్వాత |





202 కుటుంబాలున్న గోపాలరావు పేట గ్రామంలో గతంలో కేవలం 25–30 ఇళ్లలో మాత్రమే మరుగుదొడ్లు ఉండేవి. ఇప్పుడు మొత్తం అన్ని ఇళ్లలో మరుగుదొడ్లు ఉన్నాయి. ఎటువంటి సంకోచం లేకుండా వాటిని గ్రామస్తులంతా ఉపయోగిస్తున్నారని చెప్పున్నారు గోపాలరావు పేట గ్రామ సర్పంచ్ కృష్ణ గారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే కలిగే అనేక ప్రయోజనాలను గ్రామస్తులంతా తెలుసుకున్నారు. ‘‘ఈ ఏడాది వర్షాకాలంలో గ్రామంలో ఎటువంటి అంటువ్యాధులు ప్రబలలేదని’ ఆయన గొప్పగా చెప్పారు. ఇళ్లలోనే మరగుదొడ్లు ఉండటంతో ఆడపిల్లల భద్రత విషయంలో భయం లేకుండా పోయిందని వివరిస్తున్నారు. ఊరికి దూరంగా మరుగు కోసం వాళ్లు వెళ్లడంతో భయమే కాదు విషపురుగులు, పాము కాట్ల ముప్పు కూడా ఉండేది. ఇప్పుడు ఇళ్లలోనే మరుగు దొడ్లు ఉండటంతో ఆ భయం లేకుండా పోయింది.




గోపాలరావు పేట గ్రామంలోని ప్రతీ ఇంటిలోనూ మరుగుదొడ్డి ఉండాలన్న నియమం విజయవంతంగా అమలవుతోంది. బహిరంగ మలవిసర్జన చేస్తే రూ.100 జరిమానా అని ఈ గ్రామపంచాయతీలో హెచ్చరిక బోర్డు కూడా ఏర్పాటు చేశారు.

గోపాలరావు పేటకు సంబంధించి సాధించిన ఈ విజయగాధాలను రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లోనూ అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.